RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 308 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం , 28 - మార్చి 2024

# భారత్‌లోని నిరుద్యోగుల్లో

# 83 శాతం మంది యువతే

## అంతర్జాతీయ కార్మిక సంస్థ



న్యూఢిల్లీ వాస్తవ తెలంగాణ న్యూస్ : భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) పేర్కొంది. 2022లో భారత్‌లోని మొత్తం నిరుద్యోగ జనాభాలో యువత 83 శాతం మంది ఉన్నారని తెలిపింది. ఐఎల్‌వో, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ) సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024'ను చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ (సీఈఏ) వీ అనంత నాగేశ్వరన్ మంగళవారం విడుదల చేశారు. కాగా, నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 54.2 శాతం మంది ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో పురుషుల (62.2 శాతం) కంటే స్త్రీలు (76.7 శాతం) ఎక్కువగా ఉన్నారని తెలిపింది. భారత్‌లోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని ఈ రిపోర్ట్ పేర్కొంది. 2000 నుంచి 2019 వరకు యువకుల ఉపాధి, ఉపాధి పెరుగుదల తక్కువగా కనిపించిందని పరిశోధకులు గుర్తించారు. కరోనా మహమ్మారి దీనికి కారణమని అంచనా వేశారు. మరోవైపు మరో దశాబ్దంలో భారత్‌లో యువ శ్రామిక శక్తి 7-8 మిలియన్ల (70-80 లక్షలు) చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టిసారించాలని పేర్కొంది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగుపరచడం, కార్మిక మార్కెట్‌లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తోపాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది.

# మేమంతా సిద్ధం తొలి బహిరంగ సభలో : సీఎం జగన్..



వాస్తవ తెలంగాణ న్యూస్ :ఏపీ రాజకీయాల్లో హీటెక్కించే ప్రచారానికి శంఖం పూరించారు ఏపీ సీఎం వైఎస్ జగన్. మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్రను ఇడుపులపాయ నుంచి ప్రారంభించారు. ఈ యాత్ర వేంపల్లి, వీరపునాయపల్లి, ఉరుటూరు, యర్రగుంట్ల, పోట్లదుర్తి మీదుగా ప్రొద్దుటూరు చేరుకుంది. యాత్రలో పలువురిని కలుసుకుంటూ వారితో మాట్లాడుతూ సీఎం జగన్ ముందుకు సాగారు. ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ తన ప్రభుత్వంలో జరిగిన మేలు గురించి ప్రజలకు వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మన టార్గెట్ 175 సీట్లు అన్నారు. లోక్ సభ స్థానాల్లో మన టార్గెట్ 25కి 25 ఎంపీ సీట్లు అని పేర్కొన్నారు. అందుకు మీరు సిద్ధమా అని అడుగుతున్నానన్నారు. దుష్టచతుష్టయాన్ని ఎదుర్కొనేందుకు నేను సిద్ధం అన్నారు. నన్ను గెలిపించడానికి మీరు సిద్ధమా? అని ప్రజలను అడిగారు. మేము సిద్ధం అంటూ ప్రొద్దుటూరు వేదికగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు వైఎస్ జగన్. కడప జిల్లా ప్రజలు నన్ను బిడ్డలా చూసుకున్నారు.. మీ అభిమానానికి కృతజ్ఞతలు అన్నారు సీఎం జగన్.నాపై ఒంటరిగా వచ్చే ధైర్యం ఎవరికీ లేదన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబును తిట్టిన పార్టీలతో.. ఏమాత్రం సిగ్గులేకుండా పొత్తులు పెట్టుకున్నారని విమర్శించారు. అబద్ధాలు, మోసాలు చేసేవారు మనకు పోటీగా ఉన్నారని.. మన ప్రత్యర్థిగా కుట్రలు చేసే కూటమి ఉందని ఆరోపించారు. ఎన్నికల సమయంలోనే మేనిఫెస్టో గుర్తుంటుంది కానీ ఎన్నికలు కాగానే మేనిఫెస్టో చెత్తబుట్టలో వేస్తారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. కానీ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మీ కోసం 130 సార్లు బటన్‌లు నొక్కాను అయితే ప్రజలు రెండు బటన్లు నొక్కాలన్నారు. ఒకటి అసెంబ్లీ, మరొకటి పార్లమెంట్ బటన్ అని గుర్తు చేశారు. నేను దేవుడు, ప్రజలను నమ్ముకున్నా మంచిచేసే ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారని తెలిపారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## ఫైనల్ జాబితాపై అధిష్టానంతో మంతనాలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : కాంగ్రెస్ హైకమాండ్ సమావేశంలో పాల్గొని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మరో ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. ఆయన వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ఉన్నారు. లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికే పార్టీ నేతలు, క్యాడర్ తో సంప్రదింపులు పూర్తి చేసింది.అందుకు అనుగుణంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల జాబితాను రూపొందించారు. పార్టీ అధిష్టానాన్ని సంప్రదించిన తర్వాత భువనగిరి, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్ నియోజకవర్గాలకు ఎనిమిది మంది అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు.అయితే ఖమ్మం, భువనగిరి లోక్ సభ స్థానాలపై అటు పార్టీ నాయకుల్లో, ఇటు జనాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. డిప్యూటీ సీఎం భట్టి ఖమ్మం టికెట్ ను తన సతీమణి నందినికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఇవ్వాలని కోరుతున్నారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సోదరుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మద్దతుతో తన సతీమణి లక్ష్మికి భువనగిరి టికెట్ ఆశిస్తున్నారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ స్థానాలకు కూడా పలువురు ఆశావహులు ఉండటంతో అభ్యర్థుల ఎంపికను ఆసక్తిగా

# హైలైట్స్

## ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్..



### 277 రన్స్‌తో రికార్డు సృష్టించిన సన్‌రైజర్స్

వాస్తవ తెలంగాణ న్యూస్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ 8వ మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టింది. అచ్చొచ్చిన స్టేడియంలో ముంబై బౌలర్లను ఊచకోత కోస్తూ 3 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. దాంతో, గతంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూ-రు పేరిట ఉన్న 263 పరుగుల రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. సొంత మైదానంలో హైదరాబాద్ బ్యాటర్లంతా ఆకలిగొన్న సింహాల్లా విరుచుకుపడ్డారు. హెన్రిచ్ క్లాసెన్(80), అభిషేక్ శర్మ(63), ట్రావిస్ హెడ్(62)లు విధ్వంసం సృష్టించారు. దాంతో, మెగా టోర్నీ చరిత్రలో కొత్త అధయాన్ని హైదరాబాద్ కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఉప్పల్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిసింది. ఐపీఎల్ మ్యాచ్ మాజాను ఆస్వాదించేందుకు స్టేడియం వెళ్లిన అభిమానులంతా బౌండరీల వానలో తడిసి ముద్దయ్యారు. సొంత ప్రేక్షకుల సమక్షంలో ఆడడం ఏమోగానీ శివాలెత్తారు. వచ్చిన వాళ్ల వచ్చినట్టు బంతిని స్టాండ్స్‌లోకి పంపారు. అరంగేట్రంలోనే ఓపెనర్ ట్రావిస్ హెడ్ (62) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టి హైదరాబ్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. హెడ్ తర్వాత అభిషేక్ శర్మ(63) విధ్వంసం కొనసాగించాడు. ముంబై బౌలర్లను ఉతికారేసిన ఈ యంగ్‌స్టర్ 16 బంతుల్లోనే అర్థ శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, హైదరాబాద్ తరఫున ఫాస్టెస్ట్ ఫిఫ్టీ బాదిన ఆటగాడిగా అభిషేక్ రికార్డు నెలకొల్పాడు. అతడి విధ్వంసంతో గతంలో ఆరెంజ్ ఆర్మీ తరఫున 23 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టిన డేవిడ్ వార్నర్ రికార్డు బద్ధలైంది. ఆ తర్వాత క్లాసెన్(80), మర్క్‌రమ్(42) లు సిక్సర్లతో చెలరేగి 4వ వికెట్‌కు 116 రన్స్ జోడించారు. దాంతో, హైదరాబాద్ ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టింది.

## ఢీకొట్టిన రెండు విమానాలు..



### తప్పిన పెను ప్రమాదం..

కోల్‌కతా విమానాశ్రయంలో రన్‌వేపై రెండు విమానాలు ఢీకొట్టాయి. బుధవారం జరిగిన ఈ సంఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లకపోవడం అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలు ఒకదానికి ఒకటి ఢీకొట్టాయి. కోల్‌కతా విమానాశ్రయంలో రన్‌వేపై రెండు విమానాలు ఢీకొట్టాయి. బుధవారం జరిగిన ఈ సంఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లకపోవడం అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలు ఒకదానికి ఒకటి ఢీకొట్టాయి.బుధవారం మధ్యాహ్నం ఇండిగో విమానం బిహార్‌లోని దర్భంగా వెళ్లడానికి క్లియ-రెన్స్ కోసం వేచి ఉంది. అయితే అదే సమయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఆగి ఉన్న ఇండిగో విమానాన్ని ఢీకొట్టింది. బుధవారం మధ్యాహ్నం ఇండిగో విమానం బిహార్‌లోని దర్భంగా వెళ్లడానికి క్లియరెన్స్ కోసం వేచి ఉంది. అయితే అదే సమయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఆగి ఉన్న ఇండిగో విమానాన్ని ఢీకొట్టింది. ఈ సమయంలో ఇండిగో విమానంలో ఏకంగా 135 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరితో పాటు నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ఎలాంటి ప్రమాదం జరగలేదు. తృటిలో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ సమయంలో ఇండిగో విమానంలో ఏకంగా 135 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరితో పాటు నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ఎలాంటి ప్రమాదం జరగలేదు. తృటిలో పెను ప్రమాదం తప్పినట్లైంది.ఇదిలా ఉంటే ఈ ఘటనపై డెరెక్టర్ జనరల్ ఆఫ్ సివల్ ఏవియేషన్ సీరియస్



అయింది. రెండు ఫ్లైట్స్ పైలట్లును విధుల నుంచి తొలగించి.. వివరణ ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉంటే ఈ ఘటనపై డెరెక్టర్ జనరల్ ఆఫ్ సివల్ ఏవియేషన్ సీరియస్ అయింది. రెండు ఫ్లైట్స్ పైలట్లును విధుల నుంచి తొలగించి.. వివరణ ఇవ్వాలని కోరారు.

# అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





ఉప్పల్, మార్చి 27( వాస్తవ తెలంగాణ ):ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కాలనీవాసుల అభ్యర్ధన మేరకు బుధవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి. ఆంజనేయులు వివిధ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను పరిష్కరించారు. చిలుకా నగర్ డివిజన్ బ్యాంక్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి విజ్ఞాపన మేరకు డిప్యూటీ కమిషనర్ కాలనీలో అసోసియేషన్ వారు తెలియజేసిన వివిధ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పలు ఇంటి యజమానులు నీటిని వృధా చేస్తూ వాహనాలను ప్రాంగణాలను శుభ్రం చేసుకోవడంలో భాగంగా నీటిని రోడ్లపై వృధాగా వదిలి వేస్తున్నట్లు తెలియజేశారు. ధర్మపురి కాలనీ జివిపి పాయింట్ ను తొలగించే చర్యలు చేపట్టాలని కాలనీ వారు కోరినారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్యను కూడా డిప్యూటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం హబ్సిగూడ డివిజన్ లో నందనవనం కాలనీలో ఒక అపార్ట్మెంట్ వారు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో పాటు హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం సెక్షన్ హెడ్ చందన , సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ కాలనీ అసోసియేషన్ వారు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కు భారీ షాక్



**-ఉప్పల్ నియోజకవర్గంలో బీర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు**
**-కాంగ్రెస్ లో పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ఇతరులు**

**ఉప్పల్, మార్చి 27( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. బుధవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్లోని ఏ ఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి భారీ ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పావని రెడ్డితో పాటు భారీ సంఖ్యలో బీర్ఎస్ కార్యకర్తలు నాయకులు చేరారు.పార్టీలో చేరిన పావని రెడ్డికి రేవంత్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,సీతారాం రెడ్డి పాల్గొన్నారు, బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన నాయకులు సుదర్శన్ రెడ్డి , వంజరి ప్రవీణ్ ,వెంకట్ రెడ్డి ,సురేందర్ చారి ,బల్ నర్సింహ ,కాశ్యపి రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి ,కృష్ణ రెడ్డి వెంకట్ రెడ్డి ,విజయేందర్ ,నర్సిములు ,కాంత రెడ్డి ,రాజు ,సాయి ,శ్రీనివాస్ ,కుందంపల్లి నర్సింహా ,గోవర్ధన్ ,రాజేంద్ర ప్రసాద్ ,సత్తి రెడ్డి ,రెడ్డిఅప్ప రెడ్డి ,సుధాకర్ ,సింగం రాజు ,మోహన్ ,రాకేష్ ,పాల్గొన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్ పాటలను ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్






ఉప్పల్, మార్చి 27 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా దండెం దరువు యుట్యూబ్ ఛానెల్ ద్వారా దండెం నరేందర్ రాసి, పాడిన కారణజన్ముడు కేసిఆర్ కలియుగ రాముడు కేసిఆర్ పాటలు ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయి కుమార్, భూపతి అశోక్, మానుపాటి నరేష్, కత్తుల రాజ్ కుమార్, రాంచెర్ల బాలనర్సింహా, పూస రమేష్, భూపాల్ గౌడ్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేదాంత భజన మందిరంలో పసుపు కొట్టిన మహిళలు



## ఏప్రిల్ 9 నుండి 17 వరకు శ్రీరామనవమి వేడుకలు

సూర్యాపేట టౌన్, మార్చ్ 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) : బొడ్రాయి బజార్ లోగల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 17 వరకు నిర్వహించే శ్రీ సీతారామ సహిత కళ్యాణ వసంత నవరాత్రోత్సవముల ను పురస్కరించుకొని ప్రారంభ సూచికగా బుధవారం నాడు మహిళచే పసుపు కొట్టించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాదికి ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములు స్వామివారి సన్నిధిలో కొట్టిఅట్టి పసుపును శ్రీ రామ నామ వేడుకల్లో ఉపయోగించినట్లు తెలిపారు. అంతకుముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పసుపు దుస్తులు ధరించి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్ కమిటీ సభ్యులు వీరవెల్లి రామమూర్తి,పాలువాయి రవీందర్ సోమ సుమన్, శీలా శంకర్,యామ శ్రీనివాసులు ,రాచర్ల ప్రేమలత నకరికంటి హైమావతి, సోమ శోభ కొత్తూరు స్వాతి దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు రాఘవాచార్యులు,భక్తులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి

# లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి: కేటీఆర్

ఉప్పల్, మార్చి 27( వాస్తవ తెలంగాణ ): పదేళ్ల నిజం భారాస.. వంద రోజుల అబద్ధం కాంగ్రెస్ అని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ పార్టీ విస్తృతసాధ్యి సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు ఉన్నారని మీరంతా ఐక్యంగా నిలిచి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదన్నారు. అన్నదాతల్లో బాధ మొదలైందని, యువత ఆవేదనతో ఉన్నారని చెప్పారు. ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అధికారంలోకి వచ్చిందో తెలియక హైదరాబాద్



ప్రజలు ఆలోచనలో పడ్డారని ఎద్దేవా చేశారు. "డిసెంబర్ 9న విడుదల చేస్తామని చెప్పిన రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది? పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం లేదు. కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పై ఆటోడ్రైవర్లు కోపంగా ఉన్నారు. కేసీఆర్ ను నోటికొచ్చినట్లు దూషిస్తుంటే బాధగా అనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపే.. అరిచేవారికి సమాధానం కావాలి.మల్కాజిగిరిలో తేల్చుకుందామని రేవంత్ కు సవాల్ విసురుతున్నా. ఇద్దరం ఇక్కడి నుంచి పోటీ చేద్దాం.. ఎవరు గెలుస్తారో తేల్చుకుందాం. పెద్దపెద్ద డైలాగ్లో తప్పా.. రేవంత్ కు ధైర్యం లేదు. భాజపాలోకి పోవాలన్నది ఆయన ఆలోచన. కొంత మంది కాంగ్రెస్, భారాస ఎమ్మెల్యేలతో బిజెపి లోకి పోతారు." అని కేటీఆర్ అన్నారు. అధికారం, ఆస్తుల కోసమే రంజిత్ రెడ్డి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ కు వెళ్లారు. హస్తం పార్టీకి ఈ లోక్ సభ నియోజకవర్గంలో కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్రమైన అయోమయంలో ఉంది. చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ లలో కాంగ్రెస్ గెలవడ అసాధ్యం. చేవెళ్లలో ఏప్రిల్ 13న జరిగే సభలో కేసీఆర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే , ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లతోపాటు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పార్టీ ఇన్చార్జీలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ 100 కోట్లుకు ఎంపి స్థానాన్ని అమ్ముకున్న బీఆర్ఎస్.



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా: మెదక్ పార్లమెంట్ స్థానాన్ని రూ.100 కోట్లకు బీ ఆర్ఎస్ అమ్ముకుందని బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు కందిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఉమ్మడి మెదక్ జిల్లాపై మంత్రి హరీష్ రావు పెత్తనం చేయడం సరికాదని చెప్పారు దమ్ముంటే సొంత జిల్లా కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించారు సమావేశంలో నాయకులు పాల్గొన్నారు

# వివేకా హత్యపై సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు



ప్రొద్దుటూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):58 నెలల తన పాలనలో ప్రతి రంగంలోనూ మార్పులు తీసుకొచ్చామని సీఎం జగన్ అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు..కడప జిల్లా ప్రజలను తనను బిడ్డలా చూసుకున్నారని తెలిపారు. పేద ప్రజలకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో పంచామని తెలిపారు. 2024 ఎన్నికలకు తామంతా సిద్ధంగా ఉన్నామని జగన్ పేర్కొన్నారు. పేదల భవిష్యత్తును మార్చేందుకు తాను ప్రయత్నం చేస్తుంటే దుష్టచతుష్టం అడ్డుపడుతోందని మండిపడ్డారు. దుష్టచతుష్టాన్ని ఓడించేందుకు అర్జునుడు సిద్ధంగా ఉన్నాడని సీఎం జగన్ హెచ్చరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. అబద్ధాలు, మోసాలు, కుట్రలు చేసే వారే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలను 45 ఏళ్లుగా చంద్రబాబు మోసం చేస్తూనే ఉన్నారని జగన్ విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే చంద్రబాబుకు మేనిఫెస్టో గుర్తుకువస్తుందని, ఆ తర్వాత అది చెత్త బుట్టకే పరిమితమవుతుందని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. వైఎస్ వివేకానందారెడ్డిని హత్య చేసింది ఎవరో అందరికి తెలుసన్నారు. హంతకుడికి తన ఇద్దరి చెల్లెమ్మలు మద్దతు ఇస్తున్నారని సీఎం

# ఘనంగా జరిగిన ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// టిపిసిసి ప్రధాన కార్యదర్శి,



నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నర్సాపూర్ లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య అవుల రాజిరెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు గౌడ్, రామా గౌడ్, అశోక్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మణిదీప్, రియాజ్, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు ఈస్టర్ పండుగ ఆహ్వానం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):క్రైస్తవ సోదరులకు అతి ముఖ్యమైన పండుగ ఈస్టర్. లోక రక్షకుడు ప్రభువైన ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున చనిపోయి తిరిగి మృతులలో నుండి మూడవరోజు తిరిగి సజీవంగా లేచిన రోజు ఈస్టర్ పండుగను యావత్తు ప్రపంచమంతా క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు. ఈస్టర్ పండగను పరిష్కరించుకొని ఆదివారం చింతరెడ్డిపాలెం గ్రామంలోని ఆర్సీ చర్చిలో నిర్వహింపనున్న ఈస్టర్ పండుగ వేడుకల్లో పాల్గొనవలసిందిగా నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని చింతారెడ్డిపాలెం క్రైస్తవ సోదరులు హృదయపూర్వకంగా ఆహ్వానించారు. బుధవారం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి ఈస్టర్ పర్వదిన పండుగలో పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తు దివ్య ఆశీస్సులు పొందాలని ఆర్సీ చర్చి ఫాదర్ డాక్టర్ మార్టిన్ పారిష్ ఆధ్వర్యంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎంబేటీ ఏసు



నాయుడు, చినబాబు చింతారెడ్డిపాలెం గ్రామ క్రైస్తవ పెద్దలు హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

# ఉదయగిరి మండలం వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా ముఖ్య విన్నపం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల వైసీపీ మండల అధ్యక్షులు వారికి, పార్టీ అధ్యక్షులకు మరియు నాయకులకు నా విన్నపం. నిన్న జరిగిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర లో భాగంగా సీతారాంపురం మండలంలో మండల నాయకులు, జడ్పిటిసిలు , మండల అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసిలు, సర్పంచుల్లు అందరూ కలసి ఎంత విజయవంతంగా రాజన్న విజయ సంకల్ప యాత్ర జరిగిందో మన అందరికి తెలుసు. ఆ ప్రోగ్రాం అలాగే ఉదయగిరి మండలం లో కూడా ఉండే లీడర్లు మొత్తం కలిసికట్టుగా మనలో మనకు చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న అవి పక్కన పెట్టి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి 60000వేల మెజార్టీ మరియు మన ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి గారికి 100000 మెజార్టీ వచ్చేలాగా మన ఉదయగిరి నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరం ఒక తాటిపైకి వచ్చి కృషి చేయాలి. మళ్లీ మన జననేత వై. ఎస్



జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని మనస్ఫూర్తిగా కల్లూరు వెంకటేశ్వర రెడ్డి శకునాలపల్లి సర్పంచ్ కోరుకుంటున్నాను.

# నెల్లూరు అభివృద్ధికి పునాది ఈ ఎన్నికలు





**నెల్లూరు సిటీ నియోజకవర్గం 3వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన.**
**టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాలతో నేడు నెల్లూరు సిటీ నియోజకవర్గం 3వ డివిజన్లో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలను గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థిస్తూ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా నెల్లూరు సిటీ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఏరకంగా వెనుకబడి పోయిందో ప్రతి ఒక్కరూ చూస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలతో సిటీ అభివృద్ధికి పునాది చాలా బలంగా పడుతోందని, ఆ బలమైన పునాదికి నాలుగు స్థంభాలుగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిలవనున్నారని అన్నారు. తమ కూటమికి ప్రజల నుండి వస్తోన్న అపూర్వ ఆదరణ రేపటి గెలుపుకి సంకేతంగా నేడే కనిపిస్తోందని అన్నారు. ప్రజల ఆశీస్సులతో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నేతలు,

# 25 మంది టిడిపి యూత్ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరిక.



**వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నెల్లూరు రూ-రల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల.**



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ నయోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన యువ కార్యకర్తలు బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో యువ నాయకులు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీలో చేరారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన టిడిపి యువ కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్సిపి లో చేరడం శుభ పరిణామమని నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీలో చేరిన వారిని అభినందిస్తూ మనస్ఫూర్తిగా వైసీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్య వచ్చిన పార్టీతో పాటు తాను అన్ని విధాల అండగా ఉంటానని ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. యువ నాయకులు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పెద్దలు ఆదాల ప్రభాకర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో రూరల్ నియోజకవర్గం నుండి భారీగా తెలుగుదేశం పార్టీ సంబంధించిన యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరనున్నారని దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో వైస్సార్సీపీలో మూడవ మైలు, నాలుగో మైలు నారాయణరెడ్డిపేట, మాగుంట లే ఔట్ కొత్తకాలువ, అల్లీపురం ప్రాంతాల నుండి ఆర్కాట్ సుమన్ సతీష్ రమేష్ షకీల్ ఆమెన్ సైఫ్ కిరణ్ వెంకటేశ్వర్లు చంటి తదితరులతో పాటు మరో 25 మంది టిడిపి పార్టీకి చెందిన యువకులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా వైఎస్ఆర్సీపీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన యువకులను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మేకపాటి పరామర్శ

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి వైఎస్సార్సీపీ నాయకులు పోలంరెడ్డి చిన్నారెడ్డి సోదరుడు వెంకటేశ్వరరెడ్డి బుధవారం మృతి చెందడంతో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మర్రిపాడు మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, దుగ్గురెడ్డి కృష్ణ ప్రసాద్ ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మార్చి 18 నుండి 27వ తేదీ వరకు జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డిపార్ట్మెంట్ చీఫ్అధికారులు కొండయ్య పుష్ప రాజులు తెలిపారు 10వ తరగతి చివరి సోషల్ పరీక్షకు 159 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 148 మంది విద్యార్థులు హాజరయ్యారని 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినారని తెలిపారు పరీక్షలు



ముగియటముతో విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్ద కేరింతలు కొట్టారు

# రాజకీయ పార్టీల అభ్యర్థులు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు ముందస్తు అనుమతులు తప్పనిసరి.




నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్రంలో ఓటర్ల చేర్పులు, మార్పులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ అర్జీలను పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఎన్నికల్లో నగదు, మద్యం సీజ్ చేసిన వాటి వివరాలను ప్రతిరోజు నివేదికలు పంపాలన్నారు. అలాగే ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా జరుగుతున్న మద్యం, నగదు తనిఖీలను పెంచాలన్నారు. రాష్ట్రంలో ఎం.సి.ఎం. సి కుసంబంధించిన నివేదికను ప్రతిరోజు పంపాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి సి విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించుకునే సభలకు ర్యాలీలకు ముందస్తు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించడానికి కూడా ముందస్తు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నుండి జిల్లా కలెక్టర్ హరి.నారాయణన్, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ రాజు పల్లి గ్రామస్తులు మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు ఘన స్వాగతం పలికారు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని సంజీవరాజు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్టలు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ కి ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ రామరాజు శ్రీనివాసరాజు ప్రతాప్ మరియు ప్రభాకర్ రాజు తదితరులు ఘనంగా స్వాగతించారు చంచల బాబు యాదవ్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట దుత్తలూరు మాజీ ఎంపీపీ కుర్తి రవీంద్రబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉదయగిరిలో వలస ఓటర్ల పై నేతల ప్రత్యేక దృష్టి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేని ఎన్నుకోవడంలో వలస ఓటర్ల దే కి కీలకం ఈ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు జీవనోపాధి నిమిత్తం విజయవాడ హైదరాబాద్ బెంగళూరు చెన్నై తెలంగాణ తదితర ప్రాంతాలకు వలస వెళుతూ ఉంటారు ఇప్పుడు వీరిని పోలింగ్కు తీసుకురావడంపై ఇప్పటికే అన్ని పార్టీల నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టారు



# అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లు పూర్తి.

నెల్లూరు, మార్చి 27 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సందర్శించారు. బుధవారం సాయంత్రం ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన కలెక్టర్, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు విచ్చే-యుచున్న ఎన్నికల పరిశీలకుల కోసం అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఫర్నిచర్, ఎయిర్ కండిషనర్స్, పెయింటింగ్, ఇతర మరమ్మత్తు పనులను పూర్తి చేశారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ లవన్న, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, డీఎఫ్ఓ చంద్రశేఖర్, డీఎస్ఓ వెంకటరమణ, ఈఈ మురళీకృష్ణ ఉన్నారు.



# సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెదేపా కంచుకోట బద్దలు

**తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ కండువా కప్పుకున్న వేనాటి రామచంద్రారెడ్డి**

**వేనాటి రామచంద్రారెడ్డి రాకతో తెదేపా పార్టీకి నష్టమా వైసీపీకి లాభమా**

వాస్తవ తెలంగాణ న్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ :సూ-ళ్లూరుపేట నియోజకవర్గం లో గత 40 సంవత్సరాల నుండి సంవత్సరాల నుండి ఎన్టీ రామారావు ఉన్నప్పటి నుండి సూళ్లూరుపేటలో మునిరెడ్డి హవా కొనసాగగా తర్వాత వేనాటి రామచంద్రారెడ్డి హవా కొనసాగింది. నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఆపద ఉన్న నేను ఉన్నాను అంటూ పలకరించే వ్యక్తి రామచంద్రారెడ్డి. ప్రస్తుత పరిస్థితుల్లో తెదేపా పార్టీ ప్రతిపక్షంలో ఉండగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన కొన్ని కార్యక్రమాలకు వేనాటి రామచంద్రారెడ్డికి పిలుపు రాకపోవడం అతన్ని దూరంగా పెట్టడం కొంతవరకు రామచంద్రారెడ్డి అసహనానికి గురయ్యారు. సూళ్లూరుపేట తెదేపా అభ్యర్థి నీ ఖరారు చేసి 15 రోజులు అవుతున్న ఎవరు కూడా రామచంద్రారెడ్డికి విషయం చెప్పకపోవడం కొంతవరకు బాధ కలిగించిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో తెలుగుదేశం పార్టీలో తనకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని విలేకరుల సమావేశంలో చెప్పడం కూడా జరిగింది. మంగళవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య బాలచంద్రారెడ్డి



సత్యనారాయణరెడ్డి రాం కుమార్ రెడ్డి తో కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. నియోజకవర్గంలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్న వేనాటి రామచంద్రారెడ్డి రేపు జరగబోవు శాసనసభ ఎన్నికల్లో తను వంతు కృషి కూడా ఉంటుందని చెప్పుకొచ్చారు అందరిని కలుపుకొని సూ-ళ్లూరుపేట నియోజకవర్గంలో మళ్లీ వైఎస్ఆర్సిపి జెండా నే ఎగరాలని వైఎస్ఆర్సిపి శ్రేణులు అభిమానులు నాయకులు బలంగా కోరుకుంటున్నారు. వేనాటి రామచంద్రారెడ్డి వైసీపీ పార్టీలోకి రావడం చాలా సంతోషమని వైసిపి నాయకుల తెలిపారు.

# మర్రిపాడులో పొగాకు భ్యార్ని దగ్దం



వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది.

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): మండల కేంద్రం మర్రిపాడు సోమల వెంకటేశ్వర్లు,నాగేశ్వర రావు కు చెందిన పొగాకు బ్యార్ని లో మంటలు చెలరేగాయి. అధిక వేడి ప్రభావం వలన పొగాకు ఆకు ట్రెర్ల మీద పడడంతో బ్యార్నిలో మంటలు చెలరేగి దీనివలన 1.50 లక్ష రూపాయల వరకు పొగాకు అగ్నికి ఆహుతి అయి పూర్తిగా దెబ్బతిన్నట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది స్పందించి పొగాకు బ్యార్ని లో చెలరేగిన మంటలను అదుపు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి,పొగాకు బోర్డు అధ్యక్ష లు మూలి వెంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యార్నిలో కాలిపోయిన పోగాకుకి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# వేమిరెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):టిడిపి,,బి జె పి,,జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు బుధవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు మండలం రామతీర్థంలోని పురాతన దేవాలయం అయిన కామాక్షిదేవి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిరువురికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాములు అందజేశారు. ఈ సందర్బంగా ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి రెడ్డులు మాట్లాడుతూ దేవుని ఆశీసులతో తనను యమ్ పి గా ప్రశాంతి రెడ్డిని యమ్ ఎల్ ఏ గా గెలుపుకు ఆశీసులు మెండుగా ఉండాలని తాము ఇరువురు మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండలంలోని




రామచంద్రపురం గ్రామం నుంచి అట్టహాసంగా వేలమంది కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

# స్ట్రాంగ్ రూములు ,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్:**





నెల్లూరు, మార్చి 27 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు ,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులు ఆదేశించారు. బుధవారం స్థానిక నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడులోని ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రికల ఎన్నికలకు అవసరమైన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జిల్లా ఎస్.పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి, పరిశీలించారు. స్ట్రాంగ్ రూంలు కౌంటింగ్ కేంద్రాల వద్ద చేయవలసిన ఏర్పాట్లపై సంభందిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈవియంలు,పోలింగ్ సామాగ్రిని,పోస్టల్ బ్యాలెట్లు భద్రపరచడానికి స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కళాశాల ఆవరణ చుట్టూ పటిష్ఠమైన బందోబస్తు,లోపల సీసీకెమెరాలు,బారికేడింగ్ ,లైటింగ్ కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్.పి కె. తిరుమలేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్, అదనపు ఎస్పి సౌజన్య జిల్లా రెవిన్యూ అధికారి లవన్న,రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, రెవెన్యూ , పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20వ డివిజన్లో వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ప్రజలు ఎల్లప్పుడూ శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటారని, గడిచిన 10 నెలల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలు కోరుకున్న శాంతియుత పరిపాలనను రూరల్ వైసీపీ ఇన్చార్జిగా తాను అందించానని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా గత పది నెలల కాలంలో నెల్లూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలను ప్రజలందరూ గుర్తుపెట్టుకున్నారని అందువల్లనే తాము ప్రచార కార్యక్రమాలకి విచ్చేస్తున్నప్పుడు స్థానిక ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. 20వ డివిజన్లోని వనంతోపు సెంటర్ నుండి ఆ డివిజన్ ఇంచార్జ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనంతోపు సెంటర్, ఇస్కాన్ టెంపుల్ సమీపంలోని పలు ప్రాంతాల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, గడచిన 10 నెలల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని స్థానిక ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి మద్దత్తును తెలియజేశారు. అనంతరం స్థానికులతో కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొని స్థానిక ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు చేరినందువలననే నేడు తమను ఆయా వర్గాల ప్రజలు ఆప్యాయంగా ఆదరిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, 20వ డివిజన్ ఇన్చార్జి తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్ 2 ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు పోతురాజు రమాదేవి, ఆరుగుంట రాజారెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, గొడుసు సరళమ్మ, పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, కడివేటి ప్రసన్నలక్ష్మి, వేణుంబాక వాసంతిరెడ్డి, షేక్ రసూల్ సువార్తమ్మ, గడ్డం రఘురామయ్య, రాజశేఖర్, పుట్ట రూపేష్, రాజు, శేఖర్, చిన్న గోవింద్, వినోద్, వేణుగోపాల్ రెడ్డి, కట్టా ఏడుకొండలు, సురేష్ రెడ్డి, రోజా రాణి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఏ.వినోద్ కుమార్ రెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులు మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు, మార్చి 27 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ హరి నారాయణన్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ వారి చాంబర్లో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులను రవాణా చేయడం గాని, నిల్వ చేయడం గాని చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించేలా పోస్టర్లను రూపొందించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ దివ్య ప్రత్యూష పాల్గొన్నారు.





# సంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ గమనిక

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం కలెక్టర్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ క్రాంతి మంగళవారం తెలిపారు ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య ఉన్నట్లయితే తమను సంపాదించాలని సూచించారు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా శరత్ కుమార్

సదాశివపేట వాస్తువతెలంగా న్యూస్: ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థుల రాజకీయ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిన్న రాష్ట్ర అధ్యక్షులు ఎచ్చు సునీల్ గారు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మొదటి లిస్ట్ లో భాగంగా తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షుడు సునీల్ గారు మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థులను రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో "శరత్ కుమార్ మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం నుంచి నాపై నమ్మకముంచి నన్ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన సునీల్ అన్నగారికి ధన్యవాదాలు తెలిపారు. జహీరాబాద్ పార్లిమెంట్ ప్రజలు అందరూ తనను ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తాను" అని అన్నారు...ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో వెహికల్ చెకింగ్





వాస్తవ తెలంగాణ ప్రతినిధి పవన్ :సంగారెడ్డి పట్టణం బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్ వాహనాలు తనిఖీ చేయడం జరిగింది ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు ఆర్ సి ఇన్సూరెన్స్ లైసెన్స్ పొల్యూషన్ తప్పనిసరిగా చూపించాలని అన్నారు ఏ ఒక్క పత్రము లేకున్నా ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు వాహనాలు నడిపే వారు డ్రింక్ చేయకూడదని తెలిపారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు మీకోసం మీ భార్య పిల్లలు ఇంటి దగ్గర ఎదురు చూస్తూ ఉంటారు కాబట్టి మద్యం చేయకుండా క్షేమంగా మీ గమ్యం చేరుకోవాలని వాహనదారులకు ఎస్సై వెంకటేష్ సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేష్ ఏఎస్ఐ హాజీముద్దీన్ కానిస్టేబుల్ ప్రభు తదితరులు పాల్గొన్నారు

# 2030 నాటికి మానవ మేధస్సుతో సరిపోలే కృత్రిమ మేధస్సు

**గీతం కార్యశాలలో హెదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గత**

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రానున్న బహుశా 2030 నాటికి మానవ మేధస్సుతో కృత్రిమ మేధ (ఏఐ) సరిపోలుతుందని, ప్రస్తుతం అది మనం నిర్దేశించిన పని చేయడానికే పరిమితమైందని హెదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఏఐలో ప్రఖ్యాత నిపుణుడు డాక్టర్ సిబా ఉద్గత అంచనా వేశారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ సాధించడానికి సాధారణ జ్ఞానంతో కూడిన కృత్రిమ మేధ నమూనాలను అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.సమాచార (డేటా) సేకరణలో గోప్యత, భద్రత, న్యాయబద్ధతల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, బాధ్యతాయుత మెన్న కృత్రిమ మేధ అభివృద్ధి ఆవశ్యకతను ప్రొఫెసర్ ఉద్గత నొక్కి చెప్పారు. కృత్రిము మేధలో శోధించేవారు, తాము కనుగొన్నది సమాజంపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమస్యను గుర్తించి, దానిని నిర్వహించి, అందుకు తగ్గ పరిష్కారాలను చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతీయ నిపుణులు సమస్యకు పరిష్కారం కనుగొనడంలో దిట్ట అయినా, దానిని గుర్తించి, నిర్వచించడంలో వెనుకబడినట్టు డాక్టర్ ఉద్దత చెప్పారు.వేగంగా మారుతున్న కృత్రిమ మేధ రంగంలో పునఃనైపుణ్యం పొందం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ఆవశ్యకతను జియో ప్లాట్ఫారం ప్రిన్సిపల్ డేటా సెంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కుమార్ నొక్కి చెప్పారు. ఈ రంగంలో రాణించాలంటే, పరిశ్రమ భాగస్వామ్యంతో నిరంతర



అభ్యాసంతోపాటు ఇతరులతో కలిసి పనిచేయాలని సూచించారు.ట్రిబుల్ ఐటీ హెదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ రాధికా మామిడి, ఆవిష్కరణల సాకారంలో యువత నొక్కి చెప్పారు. భవిష్యత్తు కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.వర్చువల్ సభాధ్యక్షత వహించిన గీతం సెన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ మాట్లాడుతూ, గణితం, కృత్రిమమేధ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషించాలని, ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దాదాపు 150 మంది పాల్గొన్న ఈ వర్క్షాప్, కృత్రిమ మేధ, పెద్ద భాషా నమూనాలలో తాజా పురోగతులపై చర్చ, పరస్పర సహకారానికి వేదికగా నిలిచింది. కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ మోతహర్ రెజా, సమన్వయకర్తలు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృష్ణ కుమ్మరి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# ఘనంగా జరిగిన ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నర్సాపూర్ లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య అవుల రాజిరెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆయనకు పుట్టిన రోజు శభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు గౌడ్, రామా గౌడ్, అశోక్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మణిదీప్, రియాజ్, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి: ఏప్రిల్ 3 నుంచి 10వ తరగతి స్పాట్ వెలివేషన్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఏప్రిల్ మూడవ తేదీ నుంచి పటాన్చెరువు పరిధి బిహెచ్ఇఎల్ లోని జ్యోతి విద్యాలయంలో పదవ తరగతి స్పాట్ వెలివేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాకు సంబంధించి స్పోర్ట్ వెలివేషన్ కు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా అక్రమాలకు అడ్డేది.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :గుడ్ నైట్ సంగారెడ్డి శివారులో కొందరు చేయంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు సంగారెడ్డి పట్టణంలో పార్క్ కోసం వదిలిన భూమి అక్రమాలకు గురైంది అని స్థానికులు తెలిపారు. ఎంప్లాయిస్ కాలనీలలో ప్లాట్లు వేయగా ఫోను 20 గుంటల స్థలాన్ని కాలనీ పార్క్ కోసం వదిలారని దాని విలువ సుమారు రెండు కోట్లు ఉంటుందన్నారు అయితే దీనిపై కన్నేసిన కొందరు ప్లాట్లుగా చేసి అమ్మేశారని కొనుగోలుదారులు అందులో నిర్మాణాలు చేపట్టారని తెలిపారు ఇలాంటి వాళ్ళకి నిర్మాణాలు ప్లాట్లు. ప్రభుత్వ భూములలో చేయకూడదని ఎవరు పట్టించుకోలేరని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దాం సిఐటియు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దామని సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య అన్నారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని చెప్పారు. బిజెపి గవర్నమెంట్ వచ్చినప్పటి నుంచి చాలా పరిశ్రమలు మూతపడ్డాయని అందులో పని చేసే కార్మికులు లక్షల మంది రోడ్డున పడ్డారని అందుకు బిజెపిని ఓడిద్దామని కార్మిక సంఘాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు యాదగిరి సువర్ణ శోభ సంగమేశ్వర్ ఆంజనేయులు పాల్గొన్నారు.




# పుట్ట గొడుగుల్ల వెంచర్ లు,అక్రమ బ్లాస్టింగ్లు ప్రభుత్వం పట్టించుకోదా



**- కొందరి నాయకుల అండదండలతోనే మైనింగ్ దందాలు**
**- బ్లాస్టింగ్ల వైపు చూడని ఎక్స్క్లూజివ్ అధికారులు**
**యదేచ్ఛగా అక్రమ బ్లాస్టింగులు పట్టించుకోని అధికారులు**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలంలో అక్రమ బ్లాస్టింగ్లు అక్రమ మట్టి రవాణా మనోహరాబాద్ మండలంలో అధికారుల అండదండలతో యదేచ్ఛగా కొనసాగుతున్నాయి విచ్చలవిడిగా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకున్నా బ్లాస్టింగ్,లు పుట్ట గొడుగుల్ల వెలుస్తున్న వెంచర్ లు నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా మైనింగ్ పనులు నిర్వహించొద్దని ప్రభుత్వం ఒకవైపు కట్టడి చేస్తుంటే యదేచ్ఛగా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ను అడ్డం పెట్టుకొని బ్లాస్టింగ్లు మట్టి రావనాలు రాత్రి వేళల్లో చేస్తున్నారు మనోహరాబాద్ మండలంలో కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, పారిశ్రామిక వాడలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. కళ్ళకల్, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్ళు దారిలో ఓ ప్రైవేటు వెంచర్ లో నెల రోజుల నుండి బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం అవినీతి అక్రమాలకు ఎలాంటి తావు లేదని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని ప్రభుత్వం చెబుతున్న మైనింగ్ చేయొద్దంటుంటే మరోపక్క నాయకుల అండదండలతోనే పనులు చేపడుతున్నామని భూములు కొనుగోలు చేసిన వారు తెలుపుతున్నారు.విచ్చలవిడిగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే అనుమతులు ఇవ్వాల్సిన మైనింగ్ శాఖ పట్టించుకోకపోవడంతో అక్రమ బ్లాస్టింగ్లు, అక్రమ మట్టి రవాణాను యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు స్థానిక అధికారుల మౌనంగ వుండడంతో ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు అధికారులు భారీ ఎత్తున నాయకులతో కుమ్మక్కైనందున అధికారుల మౌనం వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు మండల జిల్లా అధికారులు అక్రమ బ్లాస్టింగ్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు అక్రమం బ్లాస్టింగ్ లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అక్రమ మైనింగ్ పై చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం.

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవానికి రావాలని ముదిరాజ్ సంఘ సభ్యులు పటాన్ చెరు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ని ఆహ్వానించారు. బుధవారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ముఖ్య అతిధిగా దేవేందర్ రాజు గారు కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ భవన నిర్మాణం పూర్తి కావడం కోసం మాదిరి దేవేందర్ రాజు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు. ఏప్రిల్ 2, ఉదయం 11.30కు నూతన భవనాన్ని ప్రారంభించనున్నారు.





## మహిళను హత్య చేసిన దొంగ స్వామీజీ అరెస్టు

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:పూజలు చేస్తామని నమ్మించి మహిళను హత్య చేసిన దొంగ స్వామీజీని అరెస్టు చేసినట్లు జిన్నారం సీఐ సుధీర్ కుమార్ తెలిపారు. గుమ్మడిదల పోలీస్ స్టేషన్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బొంతపల్లికి చెందిన బుచ్చమ్మ (60) ను పూజలు చేసే మంచి జరుగుతుందని దొంగ స్వామీజీ శివ నమ్మించాడు.ఫిబ్రవరి 13వ తేదీన హత్య చేసి 4. 3 తులాల బంగారం దొంగలించాడు. పోలీసులు విచారణ చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

# ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానం



పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని వచ్చేనెల 2 తేదీన నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ను కలిసి బుధవారం సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 31న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మందు మూల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 31వ తేదీన నిర్వహించనున్న కళ్యాణోత్సవం మల్లన్న జాతర ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ బుధవారం గ్రామ కురుమ సంఘం నాయకులు కార్పొరేటర్ పుష్పా నాగేష్ దంపతులను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం జాతర గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జేల్లెల్ల లక్ష్మమ్మ పెంటయ్య కూతురి వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్ లో బుధవారం జరిగింది. వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగి నర్సింహా ,గాదె పారిజాత, నాయకులు కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,కూనూరు ముత్తయ్య ,బండ రంగారెడ్డి ,ఆవుల శ్రీధర్ ,ఉడతల శీను ,మోటె నరేందర్, కళ్లెం స్వామి, జడల శాంతి, కొండగడప చింటూ ,పావిరాల నర్సింహా ,కర్రె శీను, ఐలయ్య ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి: (డివైఎఫ్ఐ)

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్‌లిహైదరాబాద్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష ఫీజును తగించాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టెట్ పరీక్ష ఫీజు రుసుం 300 నుండి 400 వరకు ఉంది. ప్రస్తుత ప్రభుత్వం వెయ్యి రూపాయలు నిర్ణయించడం సరైంది కాదు. రెండు పేపర్లకు ₹2,000 రూపాయలు అవుతుంది ఇది నిరుద్యోగ యువత కు బారం అవుతుంది. గతంలో ఉన్న రుసుమును అమలు చేయాలి. గత అనేక ఏండ్లుగా లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ లు తీసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు టెట్ పరీక్ష ఫీజు పెంచడం వారికి మరింత నష్టం.కనుక రాష్ట్ర ప్రభుత్వం తన



ఆలోచన విరమించుకో వాలి ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహ-ాయ కార్యదర్శి జిట్టా రమేష్ నాయకులు అవిశెట్టి కిరణ్ బూర్గు గోపికృష్ణ ఆడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపియం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి




**సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్‌లిప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపియం అభ్యర్థి జహంగీర్ ను ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సిపియం కార్యాలయంలో భువనగిరి సిపియం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ తో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలకు సారద్యం వహించిన మచ్చ లేని నాయకుడు జహంగీర్ ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. బిజేపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ నిలిపిన అభ్యర్థులతో పోల్చినపుడు జహంగీర్ ప్రజానాయకుడు అని అన్నారు. బిజెపి దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించి రాజ్యగ మౌళిక అంశాల ధ్వంసం చేస్తుంది. అవినీతిని చట్టబద్దం చేసి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో లక్షల కోట్లను ఎన్నికలకు ఉపయోగించుకుంటుందన్నారు. అవినీతి లేని దేశాన్ని నిర్మిస్తామని చెబుతున్న బిజేపి ప్రభుత్వం గనులు దోచిన దొంగ గాలి జనార్థన్ ను బిజేపిలో చేర్చుకుందన్నారు. సిబిఐ,ఇడి వంటి సంస్థల ద్వారా ప్రాంతీయ పార్టీలను ప్రలోభపెట్టి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూందన్నారు. ఈ కోవలోనే ముఖ్యమంత్రులు సోరేన్,కేజ్రీవాల్ లను అరెస్టు చేసింది. ప్రపంచంలోనే కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వం బిజేపి అన్నారు. దేశ ఐక్యతను విచ్చిన్నం చేసే బిజేపిని ఎన్నికల్లో ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. వరి పంటకు ఐదు వందలు బోనస్ ఈ యాసంగి నుండి అమలు చేయాలి.రైతు బందు ఇవ్వాలి,వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ కొనసాగించి కరువు మూలంగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భుమిని పంచితే భువనగిరి పార్లమెంటు పరిదిలోనే నాలుగు లక్షల ఎకరాల భూమి ఉన్నది. అలాంటి మహాపోరాట యోదుల వారసుడిగా ముందుకొస్తున్న సిపియం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేక అశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,బోయిని ఆనంద్,మీర్ ఖాజాఅలీ,బల్గూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లాపటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవానికి రావాలని ముదిరాజ్ సంఘ సభ్యులు పటాన్ చెరు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గారిని ఆహ్వానించారు. బుధవారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ముఖ్య అతిధిగా దేవేందర్ రాజు గారు కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ భవన నిర్మాణం పూర్తి కావడం కోసం మాదిరి దేవేందర్ రాజు గారు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు. ఏప్రిల్ 2, ఉదయం 11.30కు నూతన భవనాన్ని ప్రారంభించనున్నారు.



# నిరుపేద విద్యార్థులకు భారంగా మారిన టెట్ ఎగ్జామ్ ఫీజులను ఎమ్మటే తగ్గించాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ: నిరుపేద అభ్యర్థులకు భారంగా మారిన టెట్ ఎగ్జామ్ ఫీజులను వెంటనే తగ్గించాలి ప్రగతిశీల యు-వజన సంఘం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారు ఈరోజు తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారనీ గతంలో టెట్, %ణూజ% కోసం ఎదురు చూసిన నిరుద్యోగులకి నిరాశా మిగిలిందని,గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి ఫీజు రూ. 200 , పేపర్-2 కి రూ. 200 మొత్తం కలిపి 400 రూపాయలు మాత్రమే ఉండేవి. కానీ ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫీజులను రెండు పేపర్ లకి కలిపి 1600 రూపాయలు భారీగా పెంచారని ఇది టెట్ అభ్యర్థులకు, నిరుద్యోగులకు ఇది ఆర్థికంగా భారం అవుతుందని, అసలే %దీ=ూ% ప్రభుత్వం లో నిరుద్యోగులు అనేక రకాలుగా బాధపడి ఉన్నారని,రాష్ట్రము లో రోజు రోజుకి నిరుద్యోగ సమస్య ఎక్కువైందని, %దీ=ూ% ప్రభుత్వాన్ని నిరుద్యోగులే ఓడించారని కొలువులు దొరుకుతాయని చెప్పి నిరుద్యోగులు కాంగ్రెస్ని గెలిపిస్తే, నిరుద్యోగుల దగ్గర అధికంగా ఫీజుల వసులు చేస్తుందని. హైదరాబాద్ లో వెలకి వేలు కోచింగ్ సెంటర్ లో ఫిజులు కట్టి ఉద్యోగం రాక కూలి చేసుకొని,స్వయం ఉపాధి పొందుతూన్నారని, అలాంటి పేద నిరుద్యోగుల పై ప్రభుత్వం దయ చూపకుండా ప్రభుత్వం అధిక పిజులతో అభ్యర్థులకు ఆర్థికంగా భారీగా నష్టపోయే




పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా పేద , మధ్య తరగతి అభ్యర్థులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది . కాబట్టి తెలంగాణ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద , బడుగు బలహీన వర్గాల అభ్యర్థులు ఆర్థికంగా నష్టం జరగకుండా భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించి ఆ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రగతిశీల యువజన సంఘం ( %ూ% ) జిల్లా కమిటీ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా టెట్ అభ్యర్థులను కలుపుకొని ఇతర వామపక్ష యు-వజన,విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రగతిల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ బద్రి గురవయ్య శంకర్ శ్రీకాంత్ మోహన్

# కాంగ్రెస్ లో చేరిన సామ రమణారెడ్డి



ఎల్బీనగర్, మార్చ్ 27, వాస్తవ తెలంగాణ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షిత-ులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ కు చెందిన 200 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సామ రమణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డిల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి తరలివెళ్ళి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సామ రమణారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పేద ప్రజల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ గౌడ్ నేతలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్, అనసూయ, రవీందర్, శ్రీపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బెక్కం లక్ష్మీనారాయణ, బిట్టు చిరంజీవి, ఖాదర్, జమీల్, గంగబాబు, నాగరాజు, కృష్ణయాదవ్, బండారు శ్రీనివాసరెడ్డి, నరేందర్, ఐలేష్ యాదవ్, మెట్టు వెంకటరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

**ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం**

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య



సమావేశం సాదాసీదాగా సర్వసభ్య సమావేశంముగిసింది. వరి పంటలకు వస్తున్న వ్యాధుల గురించి రైతుల పంట పొలాల దగ్గరికి వెళ్లి వ్యాధి నివారణకు కావలసిన చర్యలను రైతులకు తెలపాలని ఏఓ పద్మావతిని ఎంపీటీసీ దోమల సతీష్ ప్రశ్నించారు. అనంతరం ఆప్కార్ ఎస్ఐ శోభారాణి ని గ్రామాల్లో ఉన్న బెల్టు షాపుల్లో మందు తాగిన వారు కోటర్ తాగిన కిక్కు లేదని మద్యం ప్రియులు అంటున్నారని ఈ సందర్భంగా ఎంపిటిసి దోమల సతీష్ ఆప్కారి ఎస్ఐ ని ప్రశ్నించగా ఆప్కారి ఎస్సై సమాధానం దాటవేశారు. అనంతరం తాసిల్దార్ లాల్ బహదూర్ మాట్లాడుతూ ఎంపీ ఎలక్షన్స్ కోడ్ ఉన్నందున గ్రామాల్లో పర్మిషన్ లేకుండా మీటింగ్ లు పెట్టరాదని, గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన దిమ్మలను శిలాఫలకాలను పూర్తిగా కప్పివేయాలని స్పెషల్ అధికారులకు సూచించారు. ఎంపీపీ కన్నబోయిన జ్యోతి మాట్లాడుతూ వేసవికాలం




సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, ఎంపిడివో యాకూబ్ నాయక్, తహశీల్దార్ లాల్ బహదూర్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, జెడ్పీటిసి లక్ష్మీ జగన్మోహన్ ,ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గోగు పద్మ సత్తయ్య, దోమల సతీష్,గోరిగే నర్సింహా, గాదె పారిజాత ముకుంద,మాధూరి జ్యోతి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, వనం హర్షిని చంద్రశేఖర్, ఏనుగు పుష్పా,వెమవరపు సుధీర్ బాబు, స్పెషల్ అదికారులు ఎంపిఓ అంజిరెడ్డి, మందడి శ్రీధర్ రెడ్డి, నర్సింహా, ఎంఈఓ శ్రీధర్ రెడ్డి, ఏపీవో వెంకన్న, సిడిపిఓ శైలజ, ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, మిషన్ భగీరథ ఏఈ ప్రశాంత్ రెడ్డి,ఏఈ గాలయ్య, వార్డెన్ లో రాజ్యోన్ బాయ్,సుధాకర్, ఎక్సైజ్ ఎస్ఐ శోభారాణి,ఏఓ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:– సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండలం పరిధిలో

కార్చల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, మరియు బోనాల పండుగలో కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాంక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజయ్య గారు, రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు గారు,మండల యూత్ అధ్యక్షులు ప్రభు, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ శేషికాంత్ , మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:– సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్, సిర్గాపూర్, నాగల్గిద్ద, నారాయణఖేడ్ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో బుధవారం పలు శుభకార్యాలలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు

# ప్రజా సమస్యలపై పోరాడే సిపియం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

**సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి**

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్‌లిప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపియం అభ్యర్థి జహాంగీర్ ను ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సిపియం కార్యాలయంలో భువనగిరి సిపియం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ తో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలకు సారద్యం వహించిన మచ్చ లేని నాయకుడు జహాంగీర్ ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. బిజేపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ నిలిపిన అభ్యర్థులతో పోల్చినపుడు జహంగీర్ ప్రజానాయకుడు అని అన్నారు. బిజేపి దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించి రాజ్యగ మౌళిక అంశాల ద్వంసం చేస్తుంది. అవినీతిని చట్టబద్ధం చేసి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో లక్షల కోట్లను ఎన్నికలకు ఉపయోగించుకుంటుందన్నారు. అవినీతి లేని దేశాన్ని నిర్మిస్తామని చెబుతున్న బిజేపి ప్రభుత్వం గనులు దోచిన దొంగ గాలి జనార్ధన్ ను బిజేపిలో చేర్చుకుందన్నారు. సిబిఐ,ఇడి వంటి సంస్థల ద్వారా ప్రాంతీయ పార్టీలను ప్రలోభపెట్టి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూందన్నారు. ఈ కోవలోనే ముఖ్యమంత్రులు సోరేన్,కేజ్రీవాల్ లను అరెస్టు చేసింది. ప్రపంచంలోనే కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వం బిజేపి అన్నారు. దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే బిజేపిని ఎన్నికల్లో ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. వరి పంటకు ఐదు వందలు



బోనస్ ఈ యాసంగి నుండి అమలు చేయాలి.రైతు బందు ఇవ్వాలి,వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ కొనసాగించి కరువు మూలంగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భుమిని పంచితే భువనగిరి పార్లమెంటు పరిదిలోనే నాలుగు లక్షల ఎకరాల భూమి ఉన్నది. అలాంటి మహాపోరాట యోదుల వారసుడిగా ముందుకొస్తున్న సిపియం అభ్యర్థి జహాంగీర్ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేక అశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,బోయిని ఆనంద్,మీర్ ఖాజాఅలీ,బల్గూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన కూసుమంచి ఎంపీపీ



ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా లో ఉన్న మోపి మానసిక వికలాంగుల కేంద్రం లో కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ పెద్ద కుమారుడైన బానోత్ అనీష్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా అనాధ ఆశ్రమమును సందర్శించి అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది అందరికీ పండ్లు అందజేయడం జరిగింది ఆశ్రమానికి 7000 రూపాయలు విరాళం అందించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎప్పుడైనా అనాధ పిల్లలకు సహాయం చేయుటకు సిద్ధంగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమాల వారి స-తీమణి గొర్లపాడు తండా మాజీ సర్పంచ్ శ్రీమతి బానోత్ సరస్వతి ఆశ్రమ బాధ్యులు అనాధ పిల్లలు పలువురు పాల్గొన్నారు

# నూతన వధూవరున్న ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య మేకల మల్లిబాబు దయాకర్ రెడ్డి

ఖమ్మం వాస్తవ తెలంగాణ : నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్ కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి సమీప బంధువు పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నర్సిరెడ్డి– రమాదేవి దంపతుల కూతురు వర్ష– సుచన్ రెడ్డి ల వివాహం ఉషా హరి కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో వైభవంగా జరిగింది ఈ వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుం బూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, కామేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, ఎంపీటీసీ



రాం రెడ్డి జగన్నాథరెడ్డి, దమ్మాలపాటి సత్యం చల్ల మల్లయ్య, దేవ%శీ%డ్ల రామకృష్ణ,బావ్ సింగ్ జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత సాగర్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:– సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి చెందిన పల్లె గోపాల్ గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న యువనేత సాగర్ షెట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పాటిల్,మనోజ్ పటేల్, మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి,చెంద్రప్ప , గ్రామ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:– సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండలం పరిధిలో అల్లాపూర్ గ్రామ శివారులో గల గురుకుల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టం, బాల్య వివాహం, సైబర్ నేరాలు, చదువు ఏకాగ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పోక్సో చట్టం, బాల్య వివాహం, సైబర్ నేరాలు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పలు చట్టాలపై వివరిస్తూ ప్రతి విద్యార్థి విద్యార్థులు రేపటి పౌరులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పా-ఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం పోలీస్




సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంటులో బిజెపి విజయం ఖాయం

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డిలో బిజెపి శక్తి ఇన్చార్జిల సమావేశం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పులిమామిడి రాజు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్ పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028